క్లుప్తంగా

ఎంపీడీవోగా ఈశ్వరరావు

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం ఎంపీడీవోగా ముడిమంచి ఈశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పోలాకి ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డీగా పనిచేసిన ఈయన పదోన్నతిపై ఇచ్ఛాపురం వచ్చారు. పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో మండలాభివృద్ధికి కృషి చేద్దామన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో అలసత్వం వద్దు



మాట్లాడుతున్న డీఈ అనంతరావు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై అలసత్వం వద్దని హౌసింగ్ డీఈ ఆర్.అనంతరావు సూచించారు. బుధవారం ఇచ్ఛాపురం హౌసింగ్ డీఈగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సమావేశ మందిరంలో నాలుగు మండలాల హౌసింగ్ ఏఈ, జేఈ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం విశాఖపట్నం బదిలీపై వెళ్లిన పూర్వ డీఈ రామకృష్ణను సిబ్బంది ఘనంగా సత్కరించారు.

పరామర్శ



జోగారావుతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు

కవిటి: మండలంలోని పెద్దజల్లుపుట్టుగ గ్రామంలో ఇటీవల కొండముచ్చు దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న జల్లు జోగారావును ఎమ్మెల్సీ నర్తు రామారావు బుధవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా జోగారావు ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, బదకల భాస్కరావు, లోకేష్, రాజు ఉన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన



కవిటి: మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ

కోటబొమ్మాళి: జూలై 1వ తేదీ నుంచి జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై గంగరాం సచివాలయంలో గృహ సారథులు, వలంటీర్లతో జేసీఎస్ కన్వీనర్ గెడ్డవలస నాగభూషణరావు, ఎంఎల్‌వో తారక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈనెల 24వ తేదీ నుంచి ప్రతి ఇంటికీ వెళ్లి వినతులు స్వీకరించాలని, విద్యార్థులకు ఉచితంగా కుల, ఆదాయ ధ్రువపత్రాలు మంజూరు చేయాలని కోరారు.

కవిటి: ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం నిర్వహించనున్న జగనన్న సురక్ష పథకం ద్వారా చేపట్టనున్న పదకొండు అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఎంపీడీవో పి.సూర్యనారాయణ సూచించారు. బుధవారం రాజపురం సచివాలయంలో ఎంఎల్‌వో బి.అశోక్, జేసీఎస్ మండల కన్వీనర్ జె.యుగంధర్, గృహ సారథులు, గ్రామ వలంటీర్ల పర్యవేక్షణ నిర్వహించనున్న ఈ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆర్డీవో సీతారామ్మూర్తి

పలాస: మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆర్డీవో సీతారామ్మూర్తి సూచించారు. అల్లుకోల గ్రామంలో బుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ దువ్వాడ వామక్షి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జగనన్న లే అవుట్ పట్టాల మీద సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల నుంచి తగిన సలహాలు, సూచనలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి, చింతాడ మాధవరావు, ఎంపీడీవో ఎన్.రమేష్ నాయుడు, ఈవోపీఆర్డీ వైకుంఠరావు, పలాస ఏఈ నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం

నందిగాం: పెంటూరు సమీపంలో వెలసిన రెయ్య బోడమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మెన్ పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నడుమూరి శ్రీరామమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాలిన శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రత్యేక అహ్వానితుడు చిన్ని జోగారావు యాదవ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆరోగ్య యోగం



కోటబొమ్మాళి: కేజీబీవీలో విద్యార్థినుల ప్రదర్శన



ఇచ్ఛాపురం రూరల్: కె.శాసనాం ఉన్నత పాఠశాలలో..



సంతబొమ్మాళి: యోగా అక్షరాకృతిలో విద్యార్థులు



మందస: యోగాసనాలు వేస్తున్న ఎంఎంఎస్ సిబ్బంది



టెక్కలి: యోగా విశిష్టత వివరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజాచక్రవర్తి మల్ల

మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగ దోహదం చేస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్నిచోట్లా యోగాసనాలు వేసి, వాటి వలన ఉపయోగాలను తెలియజేశారు. పలుచోట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: రామకృష్ణాపురంలో సత్యసాయి విద్యార్థుల యోగాసనాలు



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గురుకుల పాఠశాలలో...



వజ్రపుకొత్తూరు: గోవిందపురం ఉన్నత పాఠశాలలో...



టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



పలాస: బొడ్డపాడు పాఠశాలలో....



టెక్కలి: బాలికల ఉన్నత పాఠశాలలో...



కాశీబుగ్గ: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...



సోంపేట: జింకిభద్రలో యోగాపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



టెక్కలి: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సాయికృష్ణ యోగా సభ్యులు



కవిటి: ముత్యాలపేట జెడ్పీహెచ్ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: కొత్తశాసనం స్కూల్లో...



ఇచ్ఛాపురం: మున్సిపల్ ఉన్నత పాఠశాలలో...



కవిటి: ఇద్దివానిపాలెంలో ధ్యానముద్రలో చిన్నారులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం కంద్రావార్డు పాఠశాలలో...



ఇచ్ఛాపురం: పతంజలి యోగా సమితి అధ్వర్యంలో...



కాశీబుగ్గ: రంగోయి జెడ్పీహెచ్‌ఎస్‌లో...

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- సోంపేటలో గడప గడపకూ మనప్రభుత్వం

సోంపేట: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. పట్టణంలోని సచివాలయం–1 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సుంకిడి సర్పంచ్ శిలగాన భాస్కరరావు, ఎంపీటీసీ పొడుగు కామేష్, ఉప సర్పంచ్ మల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

రైతు పక్షపాతి సీఎం జగన్

ఇచ్ఛాపురం రూరల్: రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని తేలుకుంచి రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై విత్తనాలు బుధవారం అందజేశారు. గతంలో రైతులు మండల కేంద్రాల్లో విత్తనాల కోసం రోజుల తరబడి నిలబడే పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ఇంటి వద్దకే విత్తనాలు వస్తున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేరుగు సూర్యనారాయణరెడ్డి, దక్కత శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు: రైతుల వద్దకే విత్తనాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని సైనూరు సర్పంచ్ అట్టాడ గోవిందరావు అన్నారు. పంచాయతీ పరిధిలోని పొల్లాడ ఆర్బీకే వద్ద రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. సీఎం జగన్ పాలనలో రైతు రాజ్యం వచ్చిందన్నారు. గ్రామంలోని రైతులందరికీ కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. రైతులు తమ పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకెళ్లి విత్తనాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సచివాల య కన్వీనర్ మార్పు రవికుమార్, బూత్ కన్వీనర్ ఎం.భాస్కరరావు, వీహెచ్‌ఏ సంతోష్‌రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సక్రమంగా విధులు నిర్వహించాలి

మందస: గ్రామీణ ప్రాంతాల్లోని పశు వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించాలని టెక్కలి డివిజన్ ఉపసంచాలకుడు డాక్టర్ వి.జయరాజ్ సూచించారు. పట్టణంలోని వెటర్నరీ డిస్పెన్సరీతో పాటు బుడారిసింగి సచివాలయాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, జబ్బు చేసినట్టు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు. ప్రభుత్వం ఉన్నతమైన ఆశయంలో అమలు చేస్తున్న పశువుల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంకరజాతి పాడి పశువుకు రూ.400లు ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల పాటు బీమా వర్తిస్తుందన్నారు. బీమా చేసిన పశువు మరణిస్తే రూ.30 వేల నష్టపరిహారం చెల్లించబడుతుందని తెలియజేశారు. దేశీయ ఆవుకు రూ.200లు ప్రీమియం చెల్లిస్తే, రూ.15 వేల పరిహారం వస్తుందన్నారు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఐదు పాడి పశువులకు బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పాడి పశువులకు, ఎడ్లకు, గొర్రెలకు, మేకలకు బీమా చేయించుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్య సంచాలకుడు డాక్టర్ పి.చంద్రశేఖర్, బుడారిసింగి సర్పంచ్ సురేష్‌కుమార్‌పాణిగ్రాహి, ఎంపీటీసీ సీర లోకనాథం, మందస, హరిపురం పశు వైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతి తదితరులు ఉన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న ఏడీ డాక్టర్ జయరాజ్

సంక్షిప్తంగా...

విద్యకు ప్రభుత్వం పెద్దపీట

కంచిలి: విద్యకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి అన్నారు. మండలంలోని జలంత్రకోట, గోకర్ణపురం ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రాందాసు, లడ్డుకేశవ్ పాత్రో, ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని గోవిందపురం ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల ప్రోత్సాహకాలను అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వోన్నత పాఠశాల హెచ్‌ఎం సామల సింహాచలం ఆకాంక్షించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జగనన్న ఆణిముత్యాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ప్రయోజనాలు

సోంపేట: రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడం వలన అధిక ప్రయోజనాలు ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ అన్నారు. మండలంలోని బేసి రామచంద్రాపురం గ్రామంలో వ్యవసాయాధికారులతో కలిసి మట్టి నమూనాల సేకరణ బుధవారం పరిశీలించారు. అనంతరం సోంపేటలో నిర్మాణంలో ఉన్న వైఎస్సార్ వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖల ఉపకరణాల నాణ్యత పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.జగన్మోహనరావు, వెంకటరావు, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

కవిటి: పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాల 1979–80 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నీలాచలం, ఎంఈవో ధనంజయ మజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ ఏరియాలో మాక్‌డ్రిల్

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఇండస్ట్రియల్ ఏరియాలో పలాస అగ్నిమాపక సిబ్బంది బుధవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఇండస్ట్రీ వద్ద కార్మికులు, యాజమాన్యానికి అగ్ని ప్రమాదాలపై ఎస్‌ఎఫ్‌వో సోమేశ్వరరావు అవగాహన కల్పించారు.

ట్రై సైకిల్ అందజేత

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 2వ వార్డు సాయిబులకాలనీకి చెందిన సయ్యద్ జిలానీకి పలాస మండల పరిషత్ కార్యాలయం వద్ద ట్రై సైకిల్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బడగల బ్రహ్మయ్యనాయుడు, పార్టీ అధికార ప్రతినిధి శిష్టు గోపీ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

కవిటి: స్థానిక పోలీసుస్టేషన్‌లో సీహెచ్ కపాసుకుద్ది గ్రామానికి చెందిన సంగారు ముకుందరావు తదితరులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.రాము బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. స్మార్ట్ విలేజ్ డవలప్‌మెంట్ పేరిట ఉద్యోగాలు ఇస్తామని, ఒక్కొక్కరి నుంచి రూ.3 లక్షల వంతున మొత్తం రూ.18 లక్షలు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కంటి వైద్య శిబిరం

కాశీబుగ్గ: పలాసలోని జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. షీలా కంటి ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

ఆర్థిక సాయం అందజేత

వజ్రపుకొత్తూరు: మండలంలోని గోవిందపురం ఉన్నత పాఠశాలలో 1990లో చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా కలిసి తోటి విద్యార్థి నిర్మలకు రూ.31,500 ఆర్థిక సాయం చేశారు. ఇటీవల నిర్మల భర్త మరణించడంతో ఆమె కష్టాల్లో ఉందని తెలుసుకున్న మిత్రులు, బుధవారం నౌపడలోని ఆమె ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు.

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక కిట్లును బాతుపురం, నగరంపల్లి, నువ్వలరేవు, రాజాం, అక్కుపల్లి తదితర పాఠశాలల్లో బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

కవిటి: జనవరి 2024కు పద్దెనిమిదేళ్లు రానున్న ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సుమలత సూచించారు. కవిటిలో తహసీల్దార్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బూత్ లెవెల్ అధికారులకు బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం 69 పోలింగ్ బూత్‌లపై ఆరాతీసి కొన్నింటిని పరిశీలించారు. కార్యక్రమంలో డీటీలు శ్రీహరి, పడాల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి అధిక ప్రాధాన్యత

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో తాగునీటికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని టి.బరంపురం గ్రామ దేవత ఆలయ ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి బోరుకు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ తిప్పన ధనుంజయరెడ్డి, దక్కత నర్సింహులు, దక్కత వాసు, దూపాన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలపై దృష్టి సారించాలి

ఇచ్ఛాపురం రూరల్: తమకు కేటాయించిన పంచాయతీలపై బాధ్యతలు తీసుకున్న కార్యదర్శులు దృష్టి సారించాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఇప్పిలి వెంకటరమణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 21 పంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు, ఈవోపీఆర్డీ కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన అవసరం

కవిటి: విద్యార్థి దశ నుంచే డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన అవసరమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎల్.మిశ్రో అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి డిజిటల్ లిటరసీ అవేర్నస్ క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మండలంలోని బొరివంక జెడ్పీ హెచ్ స్కూల్‌కు మొదటి స్థానం, రాజపురం ఏపీ మోడల్ స్కూల్‌కు ద్వితీయ స్థానం, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తృతీయ స్థానం దక్కాయి. వీరికి నగదుతో పాటు ప్రశంసా పత్రాలను హెచ్‌ఎం చంద్రశేఖర్‌రావు, ఎంఈవో ధనంజయమజ్జి, ఎం.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

ఇచ్ఛాపురం: మహిళల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో 2వ వార్డు సాయికిరణ్, శ్రీలక్ష్మి, 6వ వార్డు అరుణశ్రీ, స్వేచ్ఛా, 13వ వార్డు శ్రీరామలక్ష్మి, గాయత్రి తదితర మహిళా సంఘాలతో సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం జానకిరామారావు, సీవోలు బాలరాజు, సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కంచిలి: కంచిలి పరిసర గ్రామాల ఆరాధ్య దైవం కంచమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి పురుషోత్తపురం గ్రామానికి చెందిన వంకల శివాజీ కుటుంబ సభ్యులు రూ.10 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com